

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
8 పేజీలు | శుక్రవారం | నవంబర్ 10,2023 | www.navatelangana.com

ఊపందుకున్న నామినేషన్లు


మహబూబ్‌నగర్‌లో..


అలంపూర్‌లో..


కోస్గీలో..

రాష్టంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వనపర్తి నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన గెలుపు వనపర్తి ప్రజల గెలుపని రాష్ట వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన అనంతరం రాజీవ్ చౌక్ లో నిర్వహించారు. రోడ్డు షోలో రాష్ట వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నిర్వహించారు..ఈ కార్యక్రమంలో రావుల చంద్రశేఖర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, కేశవులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా గద్వాల్ నియోజకవర్గంలో మొత్తం 7 నామినేషన్లు వేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 7వ రోజున మొత్తం 29 మంది అభ్యర్థులు నామినేషన్ వేశారని, గురువారం వరకు మొత్తం 69 నామినేషన్లు దాఖలు అయ్యాయని, ఎన్నికల అధికారి పి ఉదయ్ కుమార్ నేడోక ప్రకటనలో తెలిపారు.:వనపర్తి నియోజకవర్గంలో 7వ రోజు తోమిది నామినేషన్లు దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి ఎస్. తిరుపతి రావు తెలిపారు. వనపర్తి పట్టణం వల్లభ నగర్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ప్రస్తుత రాష్ట వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తండ్రి ఎస్ రామ్‌రెడ్డి నామినేషన్ వేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం నిరంజన్ రెడ్డి 65 సంవత్సరాలు తెలిపారు. నిరంజన్ రెడ్డి తరపున మూడు సెట్లు దాఖలు అయినట్టు పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రం హనుమాన్ టెకీడికి చెందిన పూరి సురేష్ తండ్రి పూరి విజయరామయ్య 53 సంవత్సరాల వయస్సు కలిగిన అభ్యర్థి ఇండిపెండెంట్ గా ఒక సెట్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం జన సందోహంగా మారింది. మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ నామినేషన్ దాఖలు చేస్తున్నాడని తెలుసుకున్న నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద ఎత్తున జిల్లా కేంద్రానికి తరలివచ్చారు. మంత్రి మొదట తమ నివాసంలో వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. జడ్చర్ల పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా చర్ల కోల లక్ష్మారెడ్డి తన నామినేషను రిటర్నింగ్ అధికారికి గురువారం అందజేశారు.మక్తల్ పట్టణంలో గురువారం బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి మక్తల్ నియోజకవర్గ బీఆర్.ఏస్ అభ్యర్థిగా పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మయంక్ మిట్టల్‌కు మొదటి నామినేషన్ వేశారు. పరిగిలో కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన టి రామ్మోహన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.

నవతెలంగాణ- విలేకర్లు


వనపర్తిలో నిరంజన్‌రెడ్డి


జడ్చర్లలో లక్ష్మారెడ్డి ..


గద్వాలలో..

ఎలక్షన్ల అప్పుడే కాంగ్రెస్ వాళ్ళు కనబడతారు

భూగర్భ గనులు, జల వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి





నవతెలంగాణ- కోస్గి

రైతుల సంక్షేమం కోసం 24 గంటల ఉచిత కరెంటును ఇస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాదని... కాంగ్రెస్కు ఓటేస్తే కరెంటు కష్టాలు తప్పవని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామారావు అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపాలిటీ కేంద్రంలో రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గతంలో ఎమ్మెల్యేల కొనుగోలులో 50 లక్షలతో అడ్డంగా దొరికిన దొంగ.. రేవంత్ అంతర్జాతీయంగా కొడంగల్ పరువు ప్రతిష్ట తీసాడని....నేడు కాంగ్రెస్ పార్టీ టికెట్లు కోట్లుకు అమ్ముకొని రేటెంత రెడ్డిగా మారాడని మండిపడ్డారు.

రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న :

రేవంత్ ఎందుకు నోరు మెదపడం లేదు.కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి.

2018 ఎన్నికలలో కొడంగల్ లో ఓడితే రాజకీయ సన్యాసం తీసుకుంటానాని ప్రగల్బాలు పలికిన రేవంత్ రెడ్డి ఎందుకు పోటీ చేస్తున్నావని మండిపడ్డారు. కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏనాడు కృషి చేయకుండా హైదరాబాదులోనే ఉంటూ బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు సంపాదించాడని అన్నారు. గత ఎన్నికల్లో గురునాథ్ రెడ్డిని 100 అడుగుల లోతున బొంద పెడతానని అన్న రేవంత్ నేడు ఓటమి భయంతో అతని ఇంటికి ఎందుకు వెళ్లాడో చెప్పాలని అన్నారు. కోస్గి, కొడంగల్ 50 పడకల ఆసుపత్రులు మద్దూర్ లో 30 పడకల ఆసు పత్రులను ప్రారంభించు కున్నామన్నారు. 45 తాండాలను పంచాయతీలు గా అప్గ్రేడ్ చేశా మన్నారు. మద్దూరును మున్సిపాలిటీ చేయాలన్నారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయా లని, 100 ఎకరాలలో ఐటీ పార్కు ఏర్పాటు చేయాలని, మహిళా డిగ్రీ కళాశాల ను మంజూరు చేయాలని కేటీఆర్ ను కోరారు. అంతరం నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

వామపక్షాల వైపు ప్రజల చూపు

- కమ్యూనిస్టుల ఓట్లపైనే చర్చ
- ఓట్లు చీలకపోతే గెలుపోటములపై ప్రభావం
- బీజేపీ ఓటమి లక్ష్యంగా పని చేయాలి
- నేటితో ముగియనున్న నామినేషన్ల ప్రక్రియ

వివరాలు4లో



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రాజకీయ పార్టీల ప్రచారం ఊపందుకుంది. నేటితో నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో ఇక ప్రచారాన్ని తీవ్రతరం చేస్తున్నాయి. రాజకీయ పార్టీలు తమ అస్త్రాలను ఉపయోగించి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ బిఆర్ఎస్ మధ్యనే పోటి నెలకొంది. ముఖ్యంగా రెండు మూడు స్థానాల్లో బీజేపీ ప్రభావం చూపే అవకాశాలున్నాయి. బీజేపీని నిలువరించడానికి కమ్యూనిస్టులు టిఆర్ఎస్ లేక కాంగ్రెస్ లో ఏదో ఒకటి గెలిచే పార్టీకి ఓటేస్తారని ఇప్పటికే ప్రకటించారు. మిగతా స్థానాలలో ఎవరి కి పడతాయోనని చర్చ జరుగుతుంది. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు కమ్యూనిస్టుల ఓట్లను సంపాదించడానికి ప్రయత్నం చేస్తున్నారు. కమ్యూనిస్టులు మాత్రం పారదర్శకంగా వ్యవహరించే పార్టీ వ్యక్తులకు ప్రాధాన్యత ఇస్తుందని చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో కమ్యూనిస్టులు తీసుకునే నిర్ణయం పై ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నవతెలంగాణ 2
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శుక్రవారం నవంబర్ 10,2023 www.navatelangana.com

బీఆర్ఎస్‌లో చేరిక



గండీడ్ : మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గురువారం జెడ్పీటీసీ మాచారం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయన పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి పరిగి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డిని ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. చేరిన వారిలో చెవుల బాలప్ప, చెవుల సత్తయ్య, మొగులయ్య, చెవుల శ్రీనివాస్ మొగులయ్య, ఆనంద్, లక్ష్మయ్య, లాలు ఉన్నారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజ్ కుమార్ రెడ్డి,మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెంట్యానాయక్,మాజీఎంపీటీసీ చంద్రయ్య, వెంకటయ్య, పగడాల హన్మంతు,మల్లయ్య, చెవుల చంద్రయ్య,బీఆర్ఎస్ గ్రామ కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్.బైక్ ర్యాలీ

బాలానగర్ : జడ్చర్ల బి.ఆర్.ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి తన నామినేషన్ దాఖలు చేస్తున్న శుభ సందర్భంగా బాలానగర్ మండల కేంద్రంలో పెద్దయపల్లి చౌరస్తా వద్ద బైక్ రాలిని మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడు వెంకట చారి గోపాల్ రెడ్డి గురువారం జెండా ఊపీ ప్రారంభించారు. బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలో నుంచి యువకులు తన బైకులతో భారీగా ర్యాలీతో వెళ్లారు . .వారికి మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి తోపాటు పలువురు స్వాగతం పలికారు. వివిధ గ్రామాల సర్పంచులు .ఎంపీటీసీలు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో నామినేషన్ వేయడానికి వెళ్తున్న తన అభ్యర్థికి మద్దతు తెలపడానికి తరలి వెళ్లారు

నామినేషన్ వేసేందుకు తరలిన లక్ష్మారెడ్డి



రాజాపూర్ : మండల కేంద్రంలోని అన్ని గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు భారీ ఎత్తున మండల కేంద్రానికి తరలివచ్చి మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నామినేషన్ పత్రాలను సమర్పించడానికి బయలుదేరి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి దగ్గరికి బయలుదేరిన జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థి చర్లకోల లక్ష్మారెడ్డి మద్దతుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్, డిసిఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం వెలవెల



బాలానగర్ : ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశం గురువారం మండల అధ్యక్షురాలు కమల అధ్యక్షతన జరిగిందిసభ్యులు లేక వెలవెల పోయింది గ్రామాలలో ఉన్న సమస్యలను ఎంపీటీసీలు సర్పంచులు సభ దృష్టికి తెస్తే సభ్యులు విని సమస్యలను పరిష్కారం చేసేవారు. అయితే గురువారం జడ్చర్ల శాసనసభ్యులు టిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి నామినేషన్ వేస్తున్న శుభ సందర్భంగా మండలంలోని సర్పంచులు. ఎంపీటీసీలు. కార్యకర్తలు అభిమానులు నామినేషన్ వేయడానికి వెళ్ళటంతో సర్వసభ్య సమావేశం సభ్యులు లేక వెలవెల పోయింది కేవలం మొక్కుబడిగా ఇద్దరు ముగ్గురు అధికారులతో ఎజెండా చదివిచ్చి ముగించారు.ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి కృష్ణారావు పాల్గొన్నారు.

బాల భవన్ లో జిల్లాస్థాయి కళా ఉత్సవ్

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ - సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో బాల భవన్ లో వనపర్తి జిల్లా స్థాయి కళా ఉత్సవ్ కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలను జిల్లా విద్యాశాఖ అధికారి నరహరి ప్రారంభించారు. ఈ కళా ఉత్సవ్ లో భాగంగా ఆర్ట్, క్రాఫ్ట్ వర్క్, ఫోక్ డాన్స్, క్లాసికల్ డాన్స్, సోలో యాక్షన్, సింగింగ్ ఇలా మొత్తం పది విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో వనపర్తి జిల్లా నుంచి 14 మండలాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష విద్యాశాఖ కమ్యూనిటీ మోబిలైజేషన్ కో-ఆర్డినేటర్ యుగంధర్, ఈ పోటీలకు న్యాయ నిర్ణీతలుగా శంకరయ్య , బైరోజు చంద్రశేఖర్, సుజాత, పాండు రంగయ్య ప్రసన్న, లావణ్య, నిరీష, బంగారు బాబు లు వ్యవహరించారు. వనపర్తి మండల సీఆర్పీ బాలవర్ధన్, కృ టీ ఐ కృష్ణయ్య, బాలేమియా, వహీద్, రవికుమార్, గోపాల్ పాల్గొన్నారు.

ఆగమైపోయింది చాలు.. అభివృద్ధి చేసుకొందాం : యెన్నం

మహబూబ్‌నగర్ : మహబూబ్ నగర్ నియోజకవర్గం అభివృద్ధిలోనూ ప్రజల స్వేచ్ఛలోను ఆగమైపోయిందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే శ్రీని వాస్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం షాషాబ్ గుట్ట తండా , షాషాబ్ గుట్ట, జగదాంబ కాలనీ, టీచర్స్ కాలనీ పలు ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహి ళలు మంగళహారతులు పట్టి పూల మాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అందులో భాగంగా పలువురు యెన్నం శ్రీనివాస్ రెడ్డికి వారి సమస్యల్ని వివరించారు. సీసీ రోడ్డు లేక , మోరీల నీరు బయటికి రావడంతో దుర్గంధం రావడం జరుగుతుంది అని, ఎన్నిసార్లు పిర్యాదు చేసిన అధికారులు , నాయకులు స్పందించిన పాపాన పోలేదు అని, చిన్న వర్షానికే వీధుల్లో నీరు నిలువ ఉంటుంది అని పలువురు మహిళలు యెన్నం శ్రీనివాస్ రెడ్డికి తెలియజేస్తూ వాపోయారు. ఇస్తరాకులు తయారు కేంద్రంలో కార్మికుల తో ముచ్చటించారు ఈ సందర్భంగా వారు యెన్నం శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడుతూ గత ప్రభుత్వం మాకు పదేళ్లగా డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, ఇక్కడ పని చేస్తే పెరిగిన ఖర్చులతో జీవనం సాగించడం కష్టంతరం అవుతుందని, రేషన్ కార్డులు రాలేదని చెప్పి కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి వారికి భరోసా కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రేషన్ కార్డులు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. వందల మంది బిఆర్ఎస్ పార్టీ కార్య కర్తలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ పి వెంకటేష్ , జిల్లా కాంగ్రెస్ ట ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ , మదీనా మజీద్ కౌన్సిలర్ మోయిన్ అలి జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ లింగం నాయక్, మాజీ జెడ్పీటీసీ కె.శేఖర్ నాయక్, శేఖర్ నాయక్, జిల్లా అధ్యక్షుడు అవేజ్ , పట్టణ మైనారిటీ అధ్యక్షులు సలాం అహ్మద్ , పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, ఖాద్రీ, మాజీ పట్టణ అధ్యక్షుడు కిషన్ నాయక్ , రామకృష్ణ నాయక్, జగదీష్, లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిగి కాంగ్రెస్ అభ్యర్థిగా టీ రామ్మోహన్ రెడ్డి నామినేషన్ దాఖలు

మహమ్మదాబాద్ : మహమ్మదాబాద్ మండల అధ్యక్షుడు కేయం నారాయణ,గండిడ్ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ర్యాలీతో పరిగి బయలుదేరారు. గురువారం పరిగి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాల పాలనలో పరిగి ప్రజల అభివృద్ధిని మరిచి వారి ఆస్తులను పెంచే పనిలో ఉన్నారని తెలిపారు. ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గాన్ని దిశగా తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శాంతి



రంగ్య, డీసీసీ ఉపాధ్యక్షులు కమతం విష్ణువర్దన్ రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ రాములు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాచారం రాఘవేందర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళితుల సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్

- కాంగ్రెస్ పార్టీ ఎస్పీసెల్ జిల్లా అధ్యక్షుడు సాయిబాబా

మహబూబ్ నగర్ : దళితుల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు ఎం.సాయిబాబా ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దళిత లోకాన్ని మరిచిన కేసీఆర్ దళిత ద్రోహిగా మిగిలారన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించారని విమర్శించారు. దళితుల కోసం కోసం ఏర్పాటు చేసిన ఎస్సీ కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. దళితులపై దాడులు జరుగుతున్నా ఎస్సీ, ఎస్టీ మానటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించలేదన్నారు. దళిత బందు దళారీ బంధుగా మారిందన్నారు. బీఅర్ఎస్ కార్యకర్తలకు దళితబందు ఇచ్చారని, రాష్ట్రంలో 18 లక్షల దళిత కుటుంబాలు ఉంటే కేవలం 35 వేల మందికే ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దళితుల అసైన్డ్ భూములను లాక్కొని అభివృద్ధి పేరున దళితులకు భూములు లేకుండా చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అంబేద్కర్ అభయహస్తం పథకం కింద ప్రతి దళితునికి రూ.12లక్షలు అందిస్తామని, అదేవిధంగా మూడు ఎస్సీ కార్పొరేషన్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ జనాభా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తామని తెలిపారు. ఉద్యోగ నోటిఫికేషన్లలో రిజర్వేషన్లు కల్పిస్తామని తెలిపారు. సమావేశంలో నాయకులు కంచిమి లక్ష్మణ్, బాలయ్య, లక్ష్మణ్, శేఖర్, శ్రీహరి, వెంకటలక్ష్మి, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
3
సమగ్ర తెలుగు దినపత్రిక
గద్వాల,నారాయణపేట
శుక్రవారం | నవంబర్ 10, 2023 | www.navatelangana.com

గద్వాలలో ఏడు నామినేషన్లు



జోగులాంబ గద్వాల : సాధారణ ఎన్నికల సందర్భంగా గద్వాల నియోజకవర్గంలో గురువారం ఏడు నామి నేషన్లు దాఖలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. అతికుల్ రహమాన్, బహుజన్ సమాజ్ పార్టి తరపున ఒక సెట్ నామినేషన్, శివా రెడ్డి బారతీయ జనతా పార్టీ తరపున 1 సెట్ నామి నేషన్, గొంగళ్ళ రంజిత్ అల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ తరపున 1 నామినేషన్, వెంకటేష్ నాయక్ స్వతంత్ర అభ్యర్థి గా ఒక సెట్ నామినేషన్, కృష్ణ బారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ తరపున 1 సెట్ నామినేషన్, ఉప్పరి రవి కుమార్ , స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ , బండ్ల జ్యోతి బీఆర్ ఎస్ తరపున నామినేషన్ వేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. రిటర్నింగ్ అధికారి అపుర్వ్ చౌహాన్ చాంబర్‌లో నామినేషన్లు స్వీకరించడం జరిగిందని , పూర్తి స్తాయిలో పరిశీలించి నామినేషన్లు తీసుకోవడం జరిగిందని , రేపు చివరి రోజు మధ్యాహ్నం 3. 00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు.

నామినేషన్ దాఖలు



ఊట్కూర్ : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బీఆర్‌ఎస్ మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సతీమణి, నాయ కులతో కలిసి స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ మొదటి సె ట్ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో తెలంగాణ ముందున్నది..

- బండ్ల సాయి సాకేత్ రెడ్డి



గట్టు : అభివృద్ధిలో తెలంగాణ ముందున్నదని ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి అన్నారు. గురువారం ఇంటింటికీ కృష్ణన్న ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్‌రెడ్డి మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్యే తనయుడికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికీ కృష్ణన్న ప్రచార యాత్రను ప్రారం భించారు. ఈ సందర్భంగా బండ్ల సాయి సాకేత్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ చేపట్టిన అభివృద్ధి పనులను గ్రామ స్తులకు వివరించారు. నవంబర్ 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీఎంగా కేసీఆర్‌ని,ఎమ్మెల్యేగా బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ ,ఎంపీపీ జె. విజయ్ కుమార్, మండల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, సర్పంచ్ల సంఘం అధ్యక్షులు మండల బాసు హనుమంతు, పీఏసీఎస్ చైర్మన్ క్యామ వెంకటేశ్వర్లు,మండల సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో డైరెక్టర్లు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు అంగడి బసవరాజ్ ,బల్గేర రామకృష్ణ నాయుడు, మోహన్ గౌడ, హనుమంత్ రెడ్డి, జయసింహ రెడ్డి, యూత్ అధ్యక్షులు సంతోష్, కృష్ణ, రాజప్ప, భాస్కర్, రాజు, వీరారెడ్డి, ఏ శివప్ప, వెంకటేష్, తిమ్మయ్య, బొజ్జప్ప, పరశురాం,.ఆంజనేయులు శెట్టి, నాగరాజ్, ఆంజనేయులు, సుదర్శన్‌రెడ్డి, వీరన్న, సోంపురం తిమ్మప్ప, లక్ష్మణ్, వడ్డే వీరన్న, తిమ్మయ్య, హెూటల్ శివ, కురువ వెంకటేష్ గౌడ్, కృష్ణయ్య, గోవిందు, సిద్ధూ, ప్రాణేష్, నవీన్, యూత్ అధ్యక్షులు సంతోష్, కార్యకర్తలు, మహిళలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- జిల్లా కన్వీనర్ బిజ్వార్ నాగేష్‌గౌడ్

ఊట్కూర్ : అభివృద్ధి చూసి ఓటు వేయాలని బీఆర్‌ఎస్ వికలాంగుల విభాగం జిల్లా కన్వీనర్ బిజ్వార్ నాగేష్‌గౌడ్ సూచించారు. గురువారం మక్తల్ మండలంలోని పసుపుల,చిట్యాల, కర్నే, పంచలింగాల గ్రామాల్లో వికలాంగుల సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 21 రకాల వికలాంగులను లెక్కిస్తే దాదాపు 20 లక్షల మంది దివ్యాం గులు ఉన్నారని, తమ కుటుంబ సభ్యులను లెక్కిస్తే దాదాపు 80 లక్షల మంది దివ్యాంగులు రాష్ట్రంలో ఉన్నారని తెలిపారు. బీఆర్‌ఎస్ దివ్యాంగులకు పలు సంక్షేమ పథకాలతో పాటు బీఆర్‌ఎస్ మేనిఫెస్టోలో దివ్యాంగుల పింఛన్ రూ.6000లకు పెంచు తున్నట్లు చెప్పడంతో పాటుగా ప్రస్తుతం గృహలక్ష్మిలో ఐదుశాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. బీఆర్‌ఎస్‌కు దివ్యాంగులంతా మద్దతు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో బీ ఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు పొందడానికి అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో నాలుగు గ్రామాల దివ్యాం గులు శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు కాడెప్ప, పాషా తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధిని చూసి ఆదరించండి

- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి



ధరూర్ : అభివృద్ధిని చూసి ఆదరించాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని కోతులగిద్ద, కేటిదొడ్డి మండలంలోని ఉమిత్యాల తండా, ఉమిత్యాల గ్రామాలలో బీఆర్‌ఎస్ గద్వాల అభ్యర్థి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పర్యటించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వివరించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దూసుకుపోతోందన్నారు. మిషన్ భగీరథతో ఇంటింటికీ నల్లానీరు అందుతున్నదని చెప్పారు.సీఎం కేసీఆర్ 24 గంటల కరెంట్ ఇస్తుండటంతో రైతులు సంతోషంగా పంటలు పండించుకుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కేసీఆర్‌ని తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, జెడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు డీ.ఆర్ విజయ్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు ఈశ్వరయ్య , సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, సర్పంచ్ రమేష్ , ఎంపీటీసీ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ మెంబర్,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింహులు, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ నాయుడు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, డి.ఆర్ శ్రీధర్ , సుధాకర్ రెడ్డి , విజయ రెడ్డి, వెంకటేష్ నాయుడు, రాజారెడ్డి, రామన్న, రాఘవేందర్ రెడ్డి, కురవ శ్రీనివాసులు, రంగస్వామి , రఘునాథ్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, చెన్నయరెడ్డి , ఖాసీం , బీఆర్‌ఎస్ యూత్ మండల ఉపాధ్యక్షులు జాంపల్లి భరత సింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ





గట్టు : ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ అన్నారు. గురువారం మండలంలోని బింగి దొడ్డి తండా, వాయలకుంట తండా, నల్ల గట్టు తండా, బస్వాపూరం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ బహుజన బిడ్డగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ బాబు, పద్మ గౌడ్, కృష్ణా రెడ్డి,గట్టు కృష్ణ మూర్తి, సత్యనారయణ, కృష్ణ, మా బాషా, తాన్య నాయక్, శ్రీను నాయక్,వెంకటేష్ నాయక్, రాము నాయక్, సంజు నాయక్, నరసింహ నాయక్, రాజు నాయక్, శ్రీను నాయక్, రాములు నాయక్, సురేష్ నాయక్, వెంకటేశ్ నాయక్, భాస్కర్ నాయక్, నరసింహ నాయక్, గోపాల్ నాయక్, పరశురామ్ నాయక్, హనుమంత్ నాయక్, శ్రీను నాయక్, వెంకటేశ్ నాయక్, నాగేష్ నాయక్, గోవింద్ నాయక్, కృష్ణా నాయక్, మాన్య నాయక్, శ్రీను నాయక్, వెంకటేశ్ నాయక్, గోపాల్ నాయక్, రాజునాయక్, పాండు నాయక్, నరసింహ నాయక్, గోపాల్ నాయక్, బుద్య నాయక్, రామ్ రావునాయక్, పీర్య నాయక్, రెడ్డి నాయక్, జమ్మిచేడు వెంకటేష్, మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

గట్టు /ధరూర్ : మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన బీజేపీ,బీఆర్‌ఎస్ నాయకులు, గౌడ్ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరిత సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.అలాగే పుటాన్ పల్లి ఉపసర్పంచ్ వెంకటేష్ , ఆటో రవి, వార్డుమెంబర్లు వెంకటస్వామి. రవి, బ్రహ్మాజి, పెద్ద నర్సింహులులతో పాటు 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ధరూర్ మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ యువత కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. వారికీ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు నల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఆనంద్ గౌడ్, తుమ్మలపల్లి అల్వాల ఈరన్న, గౌడ్, ఉదయ్ గౌడ్, చిన్న గౌడ్, మల్లి కార్జున్ గౌడ్ , బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, గోవింద్, దేవన్న, నాగన్న ఉన్నారు.

మరికల్ : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఆశీర్వదించాలని నారాయణపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ కుంభం శివకుమార్‌రెడ్డి కోరారు. మండలంలోని తిలేరు ,ఎలిగండ్ల , పెద్ద చింతకుంట, వెంకటాపూర్, ఇబ్రహీంపట్నం గ్రామాలలో నారాయణపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తీ లేర్ సర్పంచ్ రేవతమ్మ , ఎలిగేండ్ల మాజీ సర్పంచ్ హనుమంతు , మాజీ ఉపసర్పంచ్ చిన్న బాలు, ఆనందు, వార్డ్‌మెంబర్ రామ లింగప్ప, మండల సీనియర్ మహిళ నాయకు రాలు వినతమ్మ, సూర్య మోహన్ రెడ్డి , కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీ వీరన్న, గొల్ల కృష్ణయ్య, అంజలి రెడ్డి ,జె మల్లయ్య, యువక మండలి ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, కష్ఫే మహేష్, వార్డ్ మెం బర్ రామకృష్ణారెడ్డి, కష్ పే నాగరాజ్, జి మల్లేష్, జి గోవర్ధన్, పెంట మీది రాములు ,సత్తయ్య, మంగలి రఘు పాల్గొన్నారు.

ఊట్కూర్ : మండలంలోని వల్లంపల్లి, తిప్రస్ పల్లి , ఊట్కూర్ గ్రామాల నుంచి దాదాపు 45 మంది యువకులు మండల నాయకులు విగ్నేశ్వర్ రెడ్డి లింగం ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

అవకాశం ఇవ్వండి .. అభివృద్ధి చేస్తా

- ఏఐఎఫ్‌బీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్



ధరూర్ : అవకాశం ఇవ్వండి .. అభివృద్ధి చేసుకుందాం ఏ ఐ ఎఫ్ బీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని పార్శ్వార్ల గ్రామంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా, మండల, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

వాకిటి శ్రీహరిని సన్మానించిన నాయకులు



నారాయణపేటటౌన్ : దామరగిద్ద మండలం ముదిరాజ్ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ మక్తల్ నియోజకవర్గపు ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి ముదిరాజ్‌ని దామరగిద్ద ముదిరాజ్ మండల కమిటీ తరఫున మక్తల్ పట్టణంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దామరగిద్ద మండలం ముదిరాజ్ మండల కమిటీ అధ్యక్షులు కావాలి మొగులప్ప ముదిరాజ్, ఉపాధ్యక్షులు నరసింహులు ముదిరాజ్ , ప్రధాన కార్యదర్శి నీలి వెంకట్రాములు ముదిరాజ్, కార్యవర్గ సభ్యులు మల్లికార్జున్ ముదిరాజ్, ఎం. బస్వరాజ్ ముదిరాజ్ ,ఎంపీటీసీ యువత కార్యదర్శి అపల చంద్రప్ప ముదిరాజ్ ,యువత ఉపాధ్యక్షులు కే. రాములు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో

ఉండవల్లి : ఓటర్లు ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని, ఓటు విలువ తెలుసుకొని ఓటు వేయాలని ఎంపీడీవో రమణారావు అన్నారు. గురువారం కొరివిపాడు, చంద్రశేఖర్ నగర్ గ్రామాల్లోని యువకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీ మాట్లాడుతూ ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికుండా అర్హత ఉన్న వారికి ఓటు వేయాలని సూచించారు. ఓటు వేయాలని ప్రలోభాలకు గురి చేస్తే ఫోటోలు తీసి అప్లోడ్ చేసి ఉన్నతాధికారులకు పంపాలని, లేనిచో 1950 నంబర్ కి ఫోన్ చేసి సమాచార ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి, యువకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

క్యాంపు కార్యాలయాన్ని ఖాళీ చేయిస్తాం

- అవినీతికి పాల్పడితే రాళ్లతో కొట్టండి
- తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు బహుమానంగా రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపిద్దాం
- వనపర్తి నియోజకవర్గ అభ్యర్థి తూడి మెగా రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి/ వనపర్తి రూరల్

వనపర్తి ఎమ్మెల్యే మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని ఖాళీ చేయిస్తామని, మీ అందరి ఆశీర్వాదంతో అసెంబ్లీకి పంపిస్తే అవినీతికి పాల్పడినచో వాళ్లతో కొట్టండి. నియంతల కొనసాగుతున్న పాలకులను పారబోలి పారదర్శక కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తుడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మర్రికుంట దగ్గర బ్రహ్మంగారి విగ్రహం ముందు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అటు ఆంధ్ర ఇటు తెలంగాణలో అధికారం కోల్పోతామని తెలిసికూడా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి శ్రీమతి సోనియమ్మ కు రుణపడి ఉందామని ఆయన అన్నారు. ముఖ్యంగా వనపర్తి నన్ను తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవడం ద్వారా సోనియమ్మ ఆకాంక్షను నెరవేరుద్దామని ఆయన అన్నారు. ఇప్పటివరకు అధికారాన్ని వెలగబెట్టిన వారు వ్యక్తిగతంగా సంపాదన కోసం తప్ప బడుగు బలహీన వర్గాలకు యువతకు వరగబెట్టిందేమీ లేదన్నారు. ఎన్నికల్లో గెలిచేది అధికార దర్పణం కోసం కాదు లేదా ప్రజల బాగోగులను చూడాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా వనపర్తి నియోజకవర్గంలో అనేక గ్రామాలకు ఇప్పటికీ సాగునీరు లేకపోవడం విచిత్రమన్నారు. కాంగ్రెస్ గెలుపు అనేది ఇప్పటికే నిర్ధారణ అయిపోయిందని మేఘారెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. పెద్దమందడి మండలం దొరుకుటపల్లె గ్రామానికి చెందిన వాల్మీకి యువకులు గురువారం నాడు గ్రామ ఎంపిటిసి సాయి భార్గవి రాజశేఖర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి సుదర్శన్ మాసిరెడ్డి ఆధ్వర్యంలో వాల్మీకి యువకుడు వెంకటేష్ నేతలు 20 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.శ్రీరంగాపురం మండలం వెంకటాపూర్ గ్రామం నుండి వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుడిమేగా రెడ్డి ఆధ్వర్యంలో వార్డు మెంబర్లు కుమ్మరి వెంకటేష్ కుమ్మరి వల్ల స్వామి బోయ ఉషన్న మక్బూల్ బోయరాజు చాపల అశోక్ కుమ్మరి వెంకటయ్య కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు వీరిని సాధారణంగా ఆహ్వానించారు. పెద్దమందడి మండలం మనగల గ్రామానికి చెందిన చెన్నాయుడు అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తుడిమేగా రెడ్డి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వారి కుటుంబానికి అండగా ఉండాలని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరిత తిరుపతిరెడ్డి ముప్పారు రత్నయ్య ఉప్పురి సురేష్ ఉప్పారి పురుషోత్తం శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



వామపక్షాల వైపు ప్రజల చూపు

- కమ్యూనిస్టుల ఓట్లపైనే చర్చ
- ఓట్లు చీలకపోతే గెలుపోటములపై ప్రభావం
- బీజేపీ ఓటమి లక్ష్యంగా పని చేయాలి
- నేటితో ముగియనున్న నామినేషన్ల ప్రక్రియ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రాజకీయ పార్టీల ప్రచారం ఊపందుకుంది. నేటితో నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో ఇక ప్రచారాన్ని తీవ్రతరం చేస్తున్నాయి. రాజకీయ పార్టీలు తమ అస్త్రాలను ఉపయోగించి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ బి ఆర్ ఎస్ మధ్యనే పోటి నెలకొంది. ముఖ్యంగా రెండు మూడు స్థానాల్లో బీజేపీ ప్రభావం చూపే అవకాశాలున్నాయి. బీజేపీని నిలువరించడానికి కమ్యూనిస్టులు టిఆర్ఎస్ లేక కాంగ్రెస్ లో ఏదో ఒకటి గెలిచే పార్టీకి ఓటేస్తారని ఇప్పటికే ప్రకటించారు. మిగతా స్థానాలలో ఎవరి కి పడతాయోనని చర్చ జరుగుతుంది. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు కమ్యూనిస్టుల ఓట్లను సంపాదించడానికి ప్రయత్నం చేస్తున్నారు. కమ్యూనిస్టులు మాత్రం పారదర్శకంగా వ్యవహరించే పార్టీ వ్యక్తులకు ప్రాధాన్యత ఇస్తుందని చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో కమ్యూనిస్టులు తీసుకునే నిర్ణయం పై ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు.

శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య గట్టి పోటీ నెలకొన్నది. ఈసారి ఎవరు గెలిచినా రెండు నుండి ఐదు వేల ఆదిక్యం తోనే గెలిచే అవకాశాలు ఉన్నాయి. ప్రతి ఓటు విలువైనదిగా గుర్తించి రాజకీయ పార్టీలు ముందుకు కదులుతున్నాయి . వివిధ ప్రజా సంఘాలు కుల సంఘాలు సహకార సంఘాలు ఇలా ఎవరిని వదలడం లేదు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో కమ్యూనిస్టుల ఓట్లు సైతం గెలుపోటములపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి.సీపీఐ(ఎం) సిపిఐన్యూ డెమోక్రసీ ఫార్వర్డ్ బ్లాక్ కలిస్తే రాజకీయ పార్టీల గెలుపోటములపై బాబు ఉంటుంది. నీతి నిజాయితీగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల ఎజెండాను తీసుకొని ముందుకు కదులుతున్న కమ్యూనిస్టుల పట్ల సమాజంలో మంచి గౌరవం ఉంది. అయితే వీరి ఓట్లు ఎవరికి పడతాయి అన్నదే ప్రశ్నగా మిగిలింది. ముఖ్యంగా కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలలో ఏదో ఒకదానికి వేయాల్సి ఉంది. పార్టీ విధానాలతో పాటు స్థానికంగా ఎమ్మెల్యే అభ్యర్థి ఆయన పట్ల ప్రజల అభిప్రాయం వ్యక్తిగత జీవితం తదితర అనేక అంశాలను తీసుకొని వీరు మద్దతిస్తారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఇప్పటివరకు ఎవరికి మద్దతిస్తారో తెలియడం లేదు. అయితే ప్రజలు మాత్రం కమ్యూనిస్టుల ఓట్ల ప్రభావం వారు ఎవరికి మద్దతు ప్రకటిస్తారో తదితర అంశాల పట్ల ఆసక్తి కనబరుస్తున్నారు.

బీజేపీ పట్ల దూరం

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మత రహిత సమాజం కోసం కృషి చేసేవారికి సహకరించాలని కమ్యూనిస్టులు చెబుతున్నారు. ముఖ్యంగా బీజేపీ ప్రభావం చూపే కల్వకుర్తి మహబూబ్నగర్ మక్తల్ గద్వాల ఒంటి నియోజకవర్గాలలో మాత్రం బీజేపీని ఓడించే సత్తా గలిగిన రాజకీయ పార్టీకి మద్దతు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా మత వ్యాప్తిని చేసే బిజెపిని అడ్డుకునేందుకు ఏ పార్టీ బలంగా ఉందో ఆ పార్టీకి మద్దతు ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్థానిక పరిస్థితులు అధికార పార్టీ వైఫల్యాలు అభ్యర్థి వ్యవహార శైలి తర్వాత పరిగణలోకి తీసుకొని బీజేపీ యేతర పార్టీకి దగ్గర అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

లక్ష మెజారిటీ అభివృద్ధికి సోపానం

- మంత్రి నామినేషన్



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఇప్పటివరకు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి చేయబోయే అభివృద్ధికి లక్ష్య మెజార్టీ సోపానమని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం జన సందోహంగా మారింది. మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ నామినేషన్ దాఖలు చేస్తున్నాడని తెలుసుకున్న నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద ఎత్తున జిల్లా కేంద్రానికి తరలివచ్చారు. మంత్రి మొదట తమ నివాసంలో వేద పండితుల ఆశీర్వాదం తీసు కున్నారు. అనంతరం తల్లిదండ్రుల సమాధుల వద్ద వారి ఆశీర్వాదం తీసుకున్న తర్వాత నేరుగా ఎంబి చర్చిలో పాస్టర్ల ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత షాసాబ్ గుట్ట దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. సర్వమత ప్రార్థనల అనంతరం నేరుగా న్యూ టౌన్ లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం చేరుకున్నారు. అక్కడ తన కోసం ఎదురుచూస్తున్న అశేష జనవాహినితో కలిసి ర్యాలీగా నామినేషన్ వేసేందుకు బయలుదేరారు. మహబూబ్ నగర్ ను ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి చేశామని తెలిపారు. ఐటి మరియు ఎనర్జీ పార్క్ ద్వారా పది వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నా మన్నారు. త్వరలో ఏర్పాటు కానున్న ఫుడ్ పార్క్ ద్వారా నిరుద్యోగం లేకుండా చేస్తామన్నారు. విశాలమైన ఫోర్ లేన్ రోడ్లు, బైపాస్ నిర్మాణం, శిల్పారామం, ట్యాంక్ బండ్, కెసిఆర్ అర్బన్ ఎకో పార్క్, మన్యంకొండ రోప్ వే, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. అన్ని కులవృత్తులను ఆదుకుంటా మన్నారు. అనారోగ్యం బారిన పడిన వారిని కులమాతాలు, పార్టీలకు అతీతంగా ఆపదలో అండగా ఉండి ఆదు కుంటున్నా మన్నారు. వేలాది మందికి ఉచితంగా చికిత్స అందించి ప్రాణాలు కాపాడామన్నారు. సీఎం కేసీఆర్ తో ఉన్న అనుబంధంతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజలందరి ఆదరాభిమానాలతో ఘన విజయం సాధిస్తామని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఇబ్రహీం, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ రెహ్మాన్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్ యాదవ్, జేపీఎన్సీఈ చైర్మన్ కేఎస్ రవికుమార్, రైతుబంధుసమితి జిల్లా డైరెక్టర్ మల్లు నర్సింహా రెడ్డి, ఎంఐఎం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జాబెర్ బిన్ సయీద్, జిల్లా అధ్యక్షుడు హదీ, నాయకుడు జాకీర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శివరాజ్, శ్రీనివాస్ యాదవ్, కరుణాకర్ గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థిగా లక్ష్మారెడ్డి నామినేషన్



నవతెలంగాణ- బాలానగర్

ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలకు జడ్చర్ల నుండి పోటీ చేసేందుకు బిఆర్ఎస్ అభ్యర్థిగా చర్ల కోల లక్ష్మారెడ్డి తన నామినేషన్ను రిటర్నింగ్ అధికారికి గురువారంఅందజేశారు. ఆయన వెంట మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎం చంద్రశేఖర్ .బి శివకుమార్ ఉన్నారు. గులాబీమయముగా మారిన జడ్చర్ల పట్టణం జడ్చర్ల నియోజకవర్గం నుండి బాలనగర్. నవాబ్‌పేట, రాజాపూర్, జడ్చర్ల,మిడ్జిల్, ఊరుకొండ మండల గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో బైక్ ర్యాలీతో జడ్చర్ల పట్టణం గులాబీమయముగా మారింది హెూరెత్తిన గులాబి కార్యకర్తలను అదుపు చేయడానికి పోలీసులకు కష్టతరం అయింది ఒక్కొక్క మండలం నుండి 30 గ్రామాల నుండి బైక్ ర్యాలీతో జడ్చర్ల పట్టణం నిండిపోయింది.



అలంపూర్‌లో 16 నామినేషన్లు

నవ తెలంగాణ- అలంపూర్

అలంపూర్ నియోజకవర్గ ఆర్ఓ కార్యాలయంలో గురువారం 10 మంది అభ్యర్థులు, 16 నామినేషన్ లు వేశారని ఆర్ఓ చంద్రకళ అన్నారు. అలంపూర్ రిటర్నింగ్ అధికారి ఆఫీసులో ముందుగా ఉండవెల్లి మండలం, పుల్లూరు గ్రామానికి చెందిన విజయుడు, బీఆర్ఎస్ బీఫారంతో, ప్రతిపాదించిన వ్యక్తుల మార్పుతో మూడు సెట్ల నామినేషన్ సమర్పించారు. ఆయన వెంట ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామ్ రెడ్డి ఉన్నారన్నారు. అనంతరం బీజేపీ తరపున అలంపూర్ కు చెందిన చిన్న మల్లయ్య బీ ఫారం లేకుండా నామినేషన్ వేశారని, శాంతినగర్ కు చెందిన బంగి లక్ష్మన్న బీజేపీ పార్టీ తరపున ఒకటి, ఇండిపెండెంట్ గా మరో నామినేషన్ వేశారని తెలిపారు. బీఎస్పీ తరపున అలంపూర్ మండలం పుల్లూరుకు చెందిన ఎమ్ సీ. కేశవులు రెండు సెట్ల నామినేషన్ వేయగా, శాంతినగర్ కు చెందిన బీఎస్ పీ నుండి రెండో వ్యక్తిగా ఆర్ఎస్.ప్రసన్న కుమార్ రెండు సెట్ల నామినేషన్ వేశారని తెలిపారు. మేరమ్మ బీజేపీ తరపున ఒకటి, స్వతంత్రంగా ఒకటి నామినేషన్ వేశారని, బీఆర్ఎస్ బీఫారమ్ దక్కని ప్రేమలత పుల్లయ్య, బీజేపీకి చెందిన మాదన్న స్వతంత్ర అభ్యర్థులుగా ఈరోజు మూడోసెట్ సమర్పించడం జరిగిందని అన్నారు. మరియు ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ తరపున గట్టు మండలం లింగాపురానికి చెందిన లింగన్న రెండు సెట్ల నామినేషన్ వేయగా, ఎర్రవల్లికి మండలం, యక్తాపూర్ గ్రామానికి చెందిన బీసన్న స్వతంత్ర అభ్యర్థిగా సింగిల్ సెట్ నామినేషన్ వేశారని అన్నారు. బీఫారాలు ఇవ్వని అభ్యర్థులు గడువులోగా అందజేయాలని ఆర్ఓ చంద్రకళ సూచించారు. శుక్రవారం నామినేషన్లకు చివరి రోజని తెలిపారు. ఆర్ఓ కార్యాలయం చాంబర్ లోకి 3 గంటలోపు వచ్చిన అభ్యర్థుల నామినేషన్ లు మాత్రమే స్వీకరించడం జరుగుతుందని అలంపూర్ రిటర్నింగ్ అధికారి డీ చంద్రకళ తెలిపారు.

పత్తికి తెగులు

- ఎండిపోతున్న పంటలు
- సాగు నీళ్ళు వదలండి
- పట్టించుకొని పాలకులు



నవ తెలంగాణ - ఉండవెల్లి

ఖరీఫ్ రబీలో సాగు చేసిన పంటలు వర్షాలు లేక ఆర్డీఎస్ సాగునీళ్లు నోచుకోలేక పంటలు ఎండిపోతున్నాయని రైతుల ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. కృష్ణ తుంగభద్ర నదులు ఉన్న ఆర్డీఎస్ సాగునీటి ప్రాజెక్టులు ఉన్న రైతాంగని కాపాడడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు ఉన్నాయి. మానవపాడు ఉండవెల్లి మండలాల్లోనూ ఎటువంటి సాగునీటి వనరులేవు. ఆర్డీఎస్ తప్ప మరో మార్గం లేదు. పత్తి మిరప కంది వంటి పంటలు సాగు చేసినారు. పూత దశలో మెరుపు ఉంది ఎకరానికి లక్షల్లో ఖర్చయినట్లు భారీ పెట్టుబడులతో పెట్టి రైతు నీళ్ల కోసం ఆకాశం వైపు ఆర్డీఎస్ కాలువలు వైపు తొంగి చూసే పరిస్థితి ఏర్పడింది. చిన్న సన్న కారు రైతులు సాగునీళ్ల కోసం వర్షం కురువక పోవడంతో రైతులు ఆత్మహత్యలే శరణం అంటున్నారు. ఉండవెల్లి మండలంలోని మొక్కజొన్న పంట పూర్తిగా ఎండిపోయినది. సుమారు 3000 ఎకరాలు మొక్కజొన్న పంట ఎండిపోయినట్లు అధికారులు వెల్లడించారు. రబీ లో పప్పు సెనగ మినుములు వంటి పంటలు సాగు చేశారు. ఇటువంటి సాగునీళ్ల ఆధారం లేక పోవడంతో రైతులు స్థితికి చేరారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి ఆర్డీఎస్ జూరాల ద్వారా సాగు నీళ్లు విడుదల చేయాలని రైతుల కోరుతున్నారు.

కరువు మండలంగా ప్రకటించాలి.2023 సంవత్సరంలో అనుకున్నంతగా వర్షాలు కురకపోవడం వలన నియోజవర్గాని కరువు ప్రాంతంగా ప్రకటించాలని రైతులు కోరుతున్నారు. గతంలో వర్షాలు లేక పత్తికి తెగులు సోకి నాణ్యతలేని విత్తనాల ప్రభావం వల్ల పూర్తిగా నష్టపోయినట్లు రైతులు తెలిపారు. ఖరీఫ్ లో మిరప సాగు చేసిన రైతులు పూత దశలో చేరిన సాగునీరు లేనంతవలన ఎండిపోతున్నట్లు రైతుల ఆవేదన వ్యక్తపరిచారు భారీగా పెట్టుబడులు పెట్టి నష్టాల్లో కూరుకుపోతున్నట్లు రైతుల పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించి కరువు ప్రాంతంగా గుర్తించి పంటలకు నష్టపరిహారం అందించే ఆదుకోవాలని రైతులు రామాంజనేయులు మద్దిలేటి శ్రీకాంత్ రెడ్డి తదితరులు తెలిపారు. తగ్గుతున్న భూగర్భ జలాలు. వర్షాలు కురవకపోవడం వలన భూగర్భ జలాలు తగ్గి బోర్లు బావులు ఎండిపోతున్నట్లు రైతులు పేర్కొన్నారు. బోర్ల బావుల దగ్గర చేసిన పంటలు చివరి దశలో వచ్చిన సాగునీళ్లకు నోచుకోలేని దుస్థితి ఏర్పడిందని రైతులు అన్నారు. వర్షాలు కురకపోవడం వలన సాగునీళ్లు లేక పంటలు కాపాడుకోలేని పరిస్థితి ఏర్పడిందని రైతుల ఆవేదన చెందుతున్నారు. ఆర్డీఎస్ జూరాల ద్వారా ఆయకట్టు రైతులకు సాగునీలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలి

నడిగడ్డ ప్రాంతా రైతన్నను కాపాడాల్సిన బాధ్యత ఎమ్మెల్సీ చల్ల వెంకటరామిరెడ్డి పైన ఉన్నదని రైతులు కోరుతున్నారు. అలంపూర్ నియోజకవర్గంలో సాగునీలు నోచుకోలేక పంటలను కాపాడుకోలేక వేసిన పంటలు పండించుకోలేని దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సాగునీలు విడుదల చేసి రైతన్న కాపాడాల్సిన బాధ్యత ఆయన పైన ఉంది.

రైతులు రామాంజనేయులు, మద్దిలేటి శ్రీకాంత్ రెడ్డి

నిరుపేదల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం..

- కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి..



నవతెలంగాణ వెల్దండ

రాష్ట్రంలోని నిరుపేదలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తోనే సాధ్యమవుతుందని కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం రాత్రి వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మన ప్రాంతవాసి రేవంత్ రెడ్డి సీఎం అవుతారని అప్పుడు కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిచేందుకు వీలవుతుందన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి మద్దతు తెలిపాలని నారాయణరెడ్డి కోరారు. ఇప్పటికే పోతేపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీని తనవంతుగా అభివృద్ధి చేశానని ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేసి ప్రజలకు సేవకులుగా పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో వెల్దండ సర్పంచ్ భూపతిరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, పోతేపల్లి సర్పంచ్ వావిళ్ళ వెంకటమ్మ, రామకృష్ణ , ఉపసర్పంచ్ సైదయ్య, అలీ , రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

ఇంటింటి ప్రచారాలు.. ప్రశ్నల హోరు

- బీఆర్ ఎస్ నేతలకు ఇక్కట్లు
- కాంగ్రెస్ వారికి హెచ్చరికలు
- ఎన్నికలు వస్తేనే గుర్తొస్తామా?
- మా ఇంటికి ఏ పథకం వచ్చింది చెప్పాలి
- ఈసారి మారాలి మార్పు జరగాలే..



నవతెలంగాణ -బల్మూరు

ఇంటింటి ప్రచారానికి వెళున్న బి.ఆర్.ఎస్ నేతలకు మండలం లోని ఆయా గ్రామాల తో పాటు మండల కేంద్రంలో కార్యకర్తలను స్థానిక నాయకులను ఓటర్లు ప్రశ్నిస్తున్నారు. గత పదివేల పాలనలో మా ఇంటికి ఏమి ఇచ్చారు అంటూ దళిత బంధు రాలేదు బీసీ బందు ట్రాక్టర్ లోన్లు మా కాలనీకి సీసీ రోడ్డు వేయలేదని మాకు ఇల్లు కట్టుకునేందుకు స్థలం లేదని గృహలక్ష్మి పథకం ఇల్లు రాలేదని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదని మాకు పెన్షన్ రావడం లదని రేషన్ కార్డులు రాలేదని భూమిలేని మాకు సెంటు భూమి రాలేదని ఎన్నికల సమయంలో ఎన్నో చెప్తిరి కానీ ఇప్పుడు ఏమయ్యాయి అంటూ ప్రచారానికి వెళ్లిన టిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను నిలదీస్తుండడంతో చేసేది లేక నెత్తి పట్టుకుంటున్నామని కార్యకర్తలు స్థానిక నాయకులు వాపోతున్నారు. ప్రచారానికి వెళ్లిన సమయంలో ప్రశ్నల తాకిడి తట్టుకోలేకపోతున్నామని ప్రజలకు ఏం చెప్పాలో అర్థం కావడంలేదని కార్యకర్తలు నాయకులు విచారం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారానికి వెళ్తున్న సమయంలో మీరు కూడా టిఆర్ఎస్ మాదిరిగా హామీలు ఇచ్చి మరిచిపోరాదని హెచ్చరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు చేసేలా మీరే బాధ్యత వహించాలని మండలం లోని ఆయా గ్రామాల ప్రజలు కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను హెచ్చరిస్తున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాజకీ యాలకు అతీతంగా అందరికీ ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని ఇప్పుడు కూడా అలాంటి అందరికీ రాజకీయ వివక్ష లేకుండా పథకాలు వర్తించేలా చూడాలని గ్రామాల ప్రజలు కార్యకర్తలను కోరుతున్నారు. ఈసారి మార్పు జరగాలి ఎప్పుడు ఒక్కరే అధికారంలో ఉండ కూడదు. వీరికి ఒకసారి అవకాశం ఇయ్యాలే అంటూ కాంగ్రెస్ వారిని ఉద్దేశించి ఆయా గ్రామాల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తు న్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావరణం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తుండగా మాకే బాగుం దంటూ డిఆర్ఎస్ పార్టీ వారు చెప్పుకుంటున్నారు. బీఆర్ఎస్ పథకాల తీరు మరియు కార్యకర్తల తీరు పట్ల కొంత వ్యతిరేకత ఉన్నప్ప టికీ కాంగ్రెస్‌కు ఎక్కువ ముగ్గు చూపుతుండడం మండలంలో ఉన్నట్లు కనిపిస్తుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.



' ఓటరు మారాలె.. నాయకుని ఎన్నికకు చైతన్యం రావాలె. అప్పుడే సమాజం గ్రామం రాష్ట్రం దేశం బాగుంటాయి. అని చెప్పుకునే రోజులు ఒకప్పుడు..! నేడు పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయ్ అనిపిస్తుంది. మాకేమిచ్చారు.. మీకు మీరే ముందల ఉన్నవారే లబ్ధి పొందుతున్నారు..! మేమెం దుకు మీకు ఓటెయ్యాలే..? అని ప్రశ్నిస్తున్నారు నేడు. దీంతో ఓటరు లో మార్పు వచ్చిందనుకోవాలా లేదా తన అవసరాల తీర్చుకోవడం కోసమా. ఈ క్రమంలో సరైన నాయకున్ని ఎన్నుకునేందుకు ప్రయత్నించడంలో చైతన్యవంతులు అవుతున్నట్లేనా.. అంటే ప్రత్యేక శిక్షణలు ఓటరుకు అవసరం లేదు అని. పరిస్థితులను ఓటరు నేడు అవగతం చేసుకుంటున్నాడు. మార్పు అనేది సహజం అని మహనీయులు చెప్పినది నిజమనిపిస్తున్నది కదా అంటూ పలువురు విద్యాభిమానులు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుత ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీల వారు గ్రామాల్లో ఇంటింటి ప్రచారాలు నిర్వహిస్తుండగా సామాన్య ఓటర్లు ప్రశ్నిస్తున్న తీరు పట్ల విన్నవారికి ఔరా ఓటరన్నా.. ఓ అక్క అని..' అనిపిస్తున్న తీరు.

లక్ష మందితో కేసీఆర్ సభ విజయవంతం చేద్దాం

- బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ గోలి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-వెల్దండ

కల్వకుర్తిలో లక్ష మందితో కేసీఆర్ సభ ఏర్పాటు చేసి విజయ వంతం చేసి బీఆర్ఎస్ పార్టీ సత్తాను చాటుదామని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, కల్వకుర్తి బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జీ గోలి శ్రీనివా స్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలే జైపాల్ యాదవ్ గెలుపుకు దోహదపడతాయన్నారు. కారు గుర్తు పై ఓటు వేసి జైపాల్ యాదవ్ ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు భాస్కర్ రావ్, సీనియర్ నాయకులు జైపాల్ నాయక్, గోపాల్ నాయక్, సర్పంచ్‌లు అంజి నాయక్, అంజయ్య, మాజీ ఎంపీటీసీ బీమయ్యా ఉప సర్పంచ్ నరసింహ, నాయకులు యాదగిరి, రాజు నాయక్, రవిగౌడ్, రాజు, పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ జట్టుకు విద్యార్థి ఎంపిక



కందనూలు : గద్వాల్‌లో సోమనాద్రి స్టేడియంలో జరిగిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఫుట్‌బాల్ అండర్-14 సెలక్షన్‌లో త్రిశలేశ్వర్ (6వ తరగతి) విద్యార్థి రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా సీఎస్ఆర్ పాఠశాల ఫౌండర్ సి.భాస్కరరావు, యాజమాన్యం ఫసియోద్దీన్, వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ నరసింహమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ శర్మ, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, నరేష్, ఆనంద్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.

14న కళా ఉత్సవ జిల్లాస్థాయి పోటీలు

కందనూలు : కళా ఉత్సవ జిల్లాస్థాయి పోటీలు స్థానిక జాతీయోన్నత పాఠశాల నాగర్‌కర్నూల్‌లో ఈనెల 14న నిర్వహిస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల వివరాలు.. ఓకల్ మ్యూజిక్ (క్లాసికల్), ఓకల్ మ్యూజిక్ (ట్రెడిషనల్ ఫోక్), ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్ (క్లాసికల్), ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్ (ట్రెడిషనల్ ఫోక్), డాన్స్ (క్లాసికల్), డాన్స్ (ఫోక్), విజువల్ ఆర్ట్స్ 2-డైమె న్షనల్, విజువల్ ఆర్ట్స్ 3-డైమెన్షనల్, ఇండిజియస్ టాయ్స్ అండ్ గేమ్స్, డ్రామా సోలో యాక్టింగ్‌పై పోటీలు అన్ని బాలు డు, బాలిక వ్యక్తిగతంగా పోటీలలో పాల్గొనాలి. పైన తెలిపిన ప్రతి పోటీలో ప్రథమ స్థానంలో నిలిచిన వారిని రాష్ట్రస్థాయికి పంపిస్తామని ఆయన తెలిపారు. మరిన్ని వివరములకు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి (9989921105)ని సంప్రదించగలరు.

కాంగ్రెస్ నాయకుల పూజలు



కోడేరు : మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న సందర్భంగా కోడేరు మండలంలోని సీతారాముల ఆంజనేయస్వామి, సాయిబాబా గుడి, మసీద్, శివాలయం, గుట్ట శ్రీ చెన్నకేశవ స్వామి, ఖానాపూర్ దర్గా, చర్చి దగ్గర పూజలు, ప్రార్థనలు చేశారు. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు భారీ మెజారిటీతో గెలుపు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

రాజేష్ రెడ్డిని గెలిపించండి



తిమ్మాజిపేట : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలో గొరిట గ్రామంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుల్ల రాజేష్ రెడ్డిని గెలిపించాలని ముసలి దామోదర్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యేగా నిలబడిన రాజేష్‌రెడ్డికి మీ అమూల్యమైన ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మహిళా మండల కమిటీ మంజుల, కృష్ణమ్మ, కవిత, అరుణ, అశ్విని, లావణ్య, గొరిట మహిళా కమిటీ నాగమణి, పోచమ్మ, చంద్రమ్మ, రమణ, రామచంద్రయ్య, సల్ రెడ్డి, కొండపాటి కృష్ణ, మండల సీనియర్ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ సాధనకు కృషి చేయాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-వంగూరు

హ్యాట్రిక్ సాధించుటకు మీరందరు కృషి చేయాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు ప్రజలను కోరారు. గురువారం చౌదర్పల్లి పోల్కంపల్లి, కొండారెడ్డిపల్లి, తుమ్మలపల్లి, సర్వారెడ్డిపల్లి, నర్సంపల్లి గ్రామాలలో ముమ్మ రంగా బీఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హ్యాట్రిక్ సాధించుటకు మీరందరూ కృషి చేయాలన్నారు. దండు బాట, సిసి రోడ్లు, కళ్యాణ లక్ష్మి, రైతు బంధు, దళిత బంధు, రైతులు పండించిన వడ్లు కొనడం, ఇంటికి నల్ల ప్రతి గ్రామంలో సిసి రోడ్లు లక్షల కోట్లతో అచ్చంపేట నియోజక వర్గం అభివృద్ధి పథంలో నడిపించానని ఆయన తెలిపారు. ఆస్పత్రి హస్పిటల్స్ పేరిట పేద ప్రజల కడుపుకోతలు కోసి వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. కొత్తగా గ్రామ పంచాయతీలు ఏర్పరిచిన ఘనత నాదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భీమమ్మ లాలుయాదవ్, పీఏసీఎస్ చైర్మెన్ సురేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సంధ్య నర్సింహ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు గణేష్ రావు, నరేందర్ రావు, శ్రీపతిరావు, మదన్ కుమార్ రెడ్డి, శేఖర్ కుమార్, లక్ష్మణ్, రాజు, అంజయ్య, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు అంకూరి అంజి, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకూ సురేందర్, ప్రవీణ్‌రెడ్డి, వెంకటేశ్వరరావు రామకృష్ణా రెడ్డి, ఆనంద్ రెడ్డి, కంపల్లి దేవా మల్లేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు పుట్టగతులుండవు

- డీసీసీ అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ



నవతెలంగాణ-వంగూరు

రానున్న రోజుల్లో బీఆర్ఎస్‌కు పుట్టగతులుండవని మాజీ ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్ డీసీసీ అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండలంలోని కోనేటిపూర్, నర్సంపల్లి, తుమ్మలపల్లి గ్రామాలలో ప్రచారంలో భాగంగా ఆయన గడపగడపకు ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ దుకాణం బంద్, దళిత బంధు, బీసీ బందు, కేజీ టు పీజీ బందు, ఇంటికో ఉద్యోగం బందు, కేల్ ఖతం దుకాణం బందని అన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్‌కు పుట్టగతులు ఉండవన్నారు. చదువుకున్న యువత, అనుభవజ్ఞులైన పెద్దలు ఆలోచన చేయాలన్నారు. కాంగ్రెస్‌ను ఆశీర్వదిస్తే అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పండిత్ రావ్, ఎంపీటీసీ రమేష్ గౌడ్, సర్పంచ్ అల్వాల్ రెడ్డి, రంగారావు పాండురంగా రెడ్డి, హరీష్ రెడ్డి, జంగయ్య, నారాయణరెడ్డి, శంకర్, రాజాల్, జనార్దన్, ఖయ్యూం, దశరథం, శివ, చంద్రశేఖర్ ఖలీల్, రామస్వామి, నాయకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి : ఎస్ఐ

- పోలీస్ స్టేషన్‌కు 20 భారీ గేడ్స్ వితరణ



నవతెలంగాణ-తెలకపల్లి

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ వస్రం నాయక్ అన్నారు. మండలంలో ట్రాఫిక్ నియమాలు పాటించేందుకు వాహనాల అతివేగ నియంత్రణకు మండల కేంద్రంలోని శ్రీ వినాయక ట్రేడర్స్ వారు 20 భారీ గేడ్స్ (స్టాప్ బోర్డులు) తయారు చేయించి గురువారం స్థానిక ఎస్సైకి అందజేసినట్లు శ్రీ వినాయక ట్రేడర్స్ నాగార్జున సిమెంట్ ఏఎస్ఎం యాదవేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అందరి సహకారంతో మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు, ట్రాఫిక్ నియంత్రణకు రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా 20 స్టాప్ బోర్డులు వితరణ చేసిన శ్రీ వినాయక ట్రేడర్స్ దుకాణం యజమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యకరమంలో ఎస్ఐ వస్రం నాయక్ తోపాటు నాగార్జున సిమెంట్ ఏఎస్ఎం యాదవేంద్ర, సీనియర్ సేల్స్ ఆఫీసర్, ప్రకాష్ రెడ్డి, డీలర్ ప్రణవ్ రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

నాణ్యాలతో నామినేషన్

- ప్రజలు ఇచ్చిన నాణాలతోనే డిపాజిట్ ఫీజు
- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తపల్లి కుమార్



నవతెలంగాణ-కందనూలు

బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తపల్లి కుమార్ ప్రజల వద్ద సేకరించిన నాణాలతో డిపాజిట్ ఫీజు కట్టి నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా కేంద్రంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి నామినేషన్ వేయడానికి వెళ్లిన ఆయన మీడియా పాయింట్ వద్ద నామినేషన్ వేసేందుకు ప్రజల వద్ద కూడగట్టిన ఒక రూపాయి, రెండు రూపాయలు, ఐదు రూపాయల నాణేలను లెక్కపెట్టుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన తాను ప్రజలకు ఓటు, ఎన్నికల ఖర్చు కోసం నోటు ఇవ్వమని కోరమన్నారు. ప్రజలు ఇచ్చిన చిల్లర నాణాలతోనే డిపాజిట్ ఫీజు చెల్లించి, నామినేషన్ వేస్తున్నట్టు తెలిపారు. నామినేషన్ వేయడానికి డబ్బులు ఇచ్చిన ప్రజలే ఓటు కూడా వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ప్రజల మధ్య ఉన్న నాయకుడిని ఎన్నుకోవాలని, డబ్బుకు, మద్యానికి అమ్ముడు పోవద్దన్నారు.



కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

ఉప్పునుంతల : మండల పరిధిలోని వెల్టూర్ గ్రామంలో గురువారం పదో వార్డులో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు జల్లెల మల్లేష్ యాదవ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకి మద్దతుగా గడపగడపకు కాంగ్రెస్ ఎన్నికల ప్రధాన హామీలు, ఆరు గ్యారెంటీ పథకలకు సంబంధించిన విషయాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షులు గుండెమోని శ్రీశైలం యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి సంగి ప్రహ్లాద్, సోషల్ మీడియా ఎండీ ఇమ్రాన్, నాయకులు, వెంకటేష్, బి.సైదులు, మహేష్ యాదవ్, అజీమ్, షేక్ సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో సర్పంచ్ చేరిక



బల్మూరు : మండల పరిధిలోని తుమ్మెన్‌పేట్ గ్రామ సర్పంచ్ తిరుపతిరావు, వార్డ్ నెంబర్ బలికే వెంకటమ్మ, సీతారాల లింగమ్మ వీరితో పాటు 50మంది బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువాం అచ్చంపేట కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈకార్యక్రమంలో బల్మూరు మండల పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో మాజీ ఎంపీపీ చేరిక



పెద్దకొత్తపల్లి : బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రధాన అనుచరులు పెద్దకొత్తపల్లి మండల మాజీ ఎంపీపీ వరదరాజుల వెంకటేశ్వర్ రావు, చంద్రకల్ మాజీ సర్పంచ్ గడ్డం నాగయ్య, యువనాయకులు ఎదిరేపల్లి కాశన్నతో పాటు గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు సమక్షంలో గురువారం కాంగ్రెస్‌లో చేరారు. వీరిని కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

కాంగ్రెస్ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా : చిన్నారెడ్డి



వనపర్తి రూరల్ : జిల్లా కేంద్రంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో గురువారం కాంగ్రెస్ నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి జిల్లెల్ల చిన్నారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానానికి కట్టుబడి ఉంటానన్నారు. ప్రజల సమస్యలను చూసి కూడా కోసం నా కుమారుడు ఆదిత్యరెడ్డిని ఎప్పుడు మీ మధ్యలో ఉంచుతానని, నన్ను నమ్ముకున్న నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. నాకు రాజ్యసభ అయినా వస్తుంది. ఎమ్మెల్సీ అయినా ఐకామాండ్ నాకు ఇస్తుందన్నారు. కార్యకర్తలు భయపడొద్దన్నారు. ఈసారి పార్టీ టికెట్ హై కమాండ్ సోనియాగాంధీ ప్రపోజ్ చేసిందన్నారు. అయినా కూడా నాకు రాకుండా ఎన్ని విశ్వ ప్రయత్నాలు చేశారని, డబ్బు ద్వారా ఏదైనా సాధించవచ్చన్న సత్యాన్ని నిరూపించారని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. ఇక నుంచి నన్ను నమ్ముకు న్న కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.



ఘనంగా జాతీయ న్యాయసేవా దినోత్సవం

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో గురువారం జాతీయ న్యాయసేవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీవాణి హైస్కూల్ విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఎస్.శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండాలని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం నేరమన్నారు. ముఖ్యంగా విద్యార్థులు 18ఏండ్లు పైబడిన వారికి లైసెన్స్ వస్తుందని, వాహనదారులను లైసెన్సు లేకుండా వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగి నష్టం కలిగే అవకాశముందన్నారు. అంతకుముందు సీనియర్ న్యాయవాది తిప్పారెడ్డి మాట్లాడుతూ న్యాయ శాస్త్ర చట్టాలు ఏర్పాటుకు ముందు ఉన్న పరిస్థితులు ఏర్పడిన విధానాన్ని న్యాయ చట్టాల్లో గల ముఖ్యమైన అంశాలను వివరించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జికే.రాములు మాట్లాడుతూ బాల్య వివాహాల గురించి వివరిస్తూ విద్యార్థులు లక్ష్యం ఏర్పాటు చేసుకుని ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ప్రధాన కార్యదర్శి బి.అశోక్ రావు మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ గురించి తెలిపారు. అనంతరం బార్ అధ్యక్షుడు అక్కల నారాయణగౌడ్ మాట్లాడుతూ న్యాయ విభాగంలో ప్రధానంగా విభాగాలు వాటిలో సివిల్, క్రిమినల్ గురించి వాటిని ఉదాహరణలతో విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయ వాదులు దినేష్ రెడ్డి, ముక్తేశ్వర్, శివలింగం, వినోద్, అశోక్, అబ్రహం, శ్రీవాణి హైస్కూల్ కరస్పెండెంట్ గంగాధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో వ్యవసాయ విద్యార్థుల శిక్షణ



పెబ్బేరు : వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులపై అవగాహన కోసం మల్లారెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థులు, కృషి విజ్ఞాన కేంద్రం మదనపురం ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి శిక్షణ కోసం గురువారం పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో అనుభవజ్ఞులైన రైతుల నుండి విత్తనం నాటి నుండి పంట తిరిగి పొందే వరకు వ్యవసాయ మెలకువలను రైతుల నుండి అడిగి తెలుసు కుంటున్నారు. అంతేకాకుండా తమ కళాశాలలో నేర్చిన బోధన, పరిశోధన ఫలితాలను, వ్యవసాయంలో మరింత అభివృద్ధి పొందటానికి ఆధునిక సాంకేతిక పద్ధతులను ఎలా ఇంప్లిమెంట్ చేయాలని రైతులతో కలిసి చర్చిస్తున్నారు. ఈ శిక్షణలో విద్యార్థులకు మార్గదర్శకంగా మదనాపురం కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన సైంటిస్టులు రాజేందర్రెడ్డి, సురేష్ కుమార్, భవాని ఆధ్వర్యంలో వ్యవసాయ విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు.

స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా సురేష్ శెట్టి నామినేషన్



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన గాంధీ చౌక్‌లో గల బొడ్రాయి దగ్గర గల ఆర్యవైశ్య నికి చెందిన స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు అయినటువంటి పూరి సురేష్ శెట్టి గురువారం నాడు నామినేషన్ పత్రాలను కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరుపతిరావుకు సమర్పించావు ఆయన వెంట బచ్చు వెంకటేష్ మారం గోవిందు గుప్తా నవీన్ వినోద్ ఉన్నారు.

నా గెలుపు వనపర్తి ప్రజల గెలుపు





నవతెలంగాణ- వనపర్తి

రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వనపర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన గెలుపు వనపర్తి ప్రజల గెలుపని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన అనంతరం రాజీవ్ చౌక్‌లో నిర్వహించిన రోడ్డు షోలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడారు. తన గెలుపు వనపర్తి రైతన్నలు, యువతీ యువకులు విద్యార్థినీ విద్యార్థుల గెలుపని సంబోధించారు. వాళ్ల భవిష్యత్ కోసమే అనేక ఉన్నత విద్యా సంస్థలు తీసుకొచ్చానని చెప్పారు. గురుకుల పాఠశాలలు తీసుకొచ్చానని, ఈ తరం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానన్నారు. తాను చేసిన పనులు గమనించి ప్రజలు నిర్ణయం తీసుకోవాలన్నారు. యువతీ యువకులు వారి వారి బంధువులకు వివరించి కారు గుర్తుకు ఓటేయ్యమని చెప్పాలని అభ్యర్థించారు. జాకీలు పెట్టి లేపినా కాంగ్రెస్ లేవదని మంత్రి ఘాటుగా విమర్శించారు. 40ఏండ్లు కాంగ్రెస్‌కు సేవ చేసిన చిన్నారెడ్డి పనికి రాలేదన్నారు. 40 దినాల కింద చేరి పైసలిచ్చిన వ్యక్తికి కాంగ్రెస్ అభ్యర్థిని చేసిందన్నారు. వనపర్తి నుండి గెలిచి వ్యవసాయ శాఖా మంత్రిగా 80వేల మందికి రైతుబంధు ఇస్తున్నానన్నారు. 24గంటల కరంటు ఇప్పిస్తున్నానని, 40వేల మంది ఆసరా ఫించన్లు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు తీసుకువచ్చిన నియోజకవర్గం వనపర్తి అని గుర్తు చేశారు. రోడ్ల విస్తరణను చేపట్టి వనపర్తిని సుందరంగా తీర్చిదిద్దామన్నారు. నాగర్‌కర్నూలు పార్లమెంటులో ఏడింటికి ఐదుగురు కాంగ్రెస్ అభ్యర్థులు బీఆర్ఎస్ నుండి వెళ్లినవారేనన్నారు. బీఆర్ఎస్ బీఫారం మీద గెలు పొందిన పదవికి రాజీనామా చేయనోళ్లు అడ్డం, పొడుగు మాట్లాడుతున్నారన్నారు. ప్రజలు అవకాశమిస్తే ఎవరైనా ఎమ్మెల్యే కావచ్చుని, కానీ కనీసమైన అర్హత ప్రజలు చూస్తారన్నారు. సురవరం ప్రతాపరెడ్డి వంటి మహనీయుని తర్వాత ఉన్నత విద్యావంతులను ఎన్నుకున్న నియోజకవర్గం వనపర్తి ప్రజలకు ఉన్న చరిత్ర అన్నారు. నాకంటే ఎక్కువ ఏం పని చేస్తారో చెప్పే వాళ్లను ప్రజలు పరిగణనలోకి తీసుకుంటారన్నారు. ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నానన్నారు. మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి మీ కళ్ల ముందు పెడతానని హామి ఇచ్చారు. వనపర్తిని రాష్ట్రంలో అగ్రశ్రేణి నియోజకవర్గాల్లో ఒకటిగా నిలబెట్టానన్నారు. పార్టీలకు అతీతంగా సమస్యల గురించి మెసేజ్ చేసిన వారికి, కలిసిన వారికి పనిచేసి పెట్టానన్నారు. తాను చేసిన పనులు ఇతర పార్టీల వారిని అడిగినా చెబుతారన్నారు. కార్యక్రమంలో రావుల చంద్రశేఖర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, కేశవులు పాల్గొన్నారు.

11న ఛలో హైదరాబాద్‌'ను విజయవంతం చేయండి

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు
- మాదిగల విశ్వరూప మహాసభ వాల్ పోస్టర్లు విడుదల



నవతెలంగాణ- వనపర్తి

నవంబర్ 11న ఏ పార్టీ ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మహాజన్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో గురువారం మాదిగల విశ్వరూప మహాసభ వాల్ పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తక్షణమే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సభను మాదిగ జాతి ముద్దుబిడ్డలు విజయవంతం చేయడానికి స్వచ్ఛందంగా కదలి రావాలని కోరారు. మాదిగలు, ఉపకులాల విశ్వరూప మహాసభకు ముఖ్య అతిథులుగా పీఎం నరేంద్రమోడీ హాజరవుతారని తెలిపా రు. ఏడున్నర దశాబ్దాల మాదిగ, ఉపకులాల ఆకాంక్ష తరత రాలుగా అన్యాయానికి గురైన కోట్లాది మంది మాదిగ ఉపకులాల ప్రజల ఆవేదన, ముప్పై ఏళ్ల ఉద్యమ సంకల్పా నికి గుర్తుగా మన ఐక్యతను, పట్టుదలను ప్రధానమంత్రి నరేంద్ర మోడి ముందు లక్షలాదిగా తరలి వచ్చి ప్రదర్శిద్దా మన్నారు. ఉత్తరాదిలో జరిగే కుంభమేళా, దక్షణాదిలో జరి గే సమ్మక్క-సారక్క జనజాతర, రెండు కలిస్తే ఎంత జన సునామీ సృష్టిస్తోందో అంతకంటే ఎక్కువగా మన విశ్వరూపం ద్వారా మనం ప్రధానమంత్రికి ప్రపంచానికి చూపెడుదామన్నారు. నవంబరు 11న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే విశ్వరూప మహాసభకు ఉపకులాలా ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ గంధం గట్టయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ అనుబంధాల సంఘాల సమన్వయ కర్త, ప్రజా వాగ్గేయ కళాకారుడు రాజారాం ప్రకాష్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటర్ సభ్యులు గంధం నాగరాజు మాదిగ, రాజానగరం రాజేష్ మాదిగ, తగుల వెంకట స్వామి మాదిగ, ఎంఈఎఫ్ రాష్ట నాయకులు కేశపాగు కేశవులు ఎమ్మార్పీఎస్ రాష్ట సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

పెబ్బేరు : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వినోద్ కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరు పట్టణంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ అధికారుల సమక్షంలో నేటి సమాజంలో జరుగుతున్న ఆన్‌లైన్ డిజిటల్ చెల్లింపులు జరుగుతున్న మోసాలు, సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సైబర్ నేరాలు కూడా విపరీతంగా పెరిగిపోయాయన్నారు. అలాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండా లని ఆయన సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ రెడ్డి ఆర్బిఐ అధికారులు శివకుమార్ రెడ్డి అరవింద్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆస్పత్రులలో సాధారణ కాన్పులే చేయాలి



వనపర్తి రూరల్ : జిల్లా కేంద్రంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో గురువారం జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రి డాక్టర్స్‌కు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆస్పత్రిలో సాధారణ కాన్పులు ఎక్కువగా చేయాలని సి సెక్షన్స్ తగ్గించాలని ప్రతి ఒక్కరూ మెడిటేషన్ ప్రతిరోజు చేయాలని వారానికి ఒకసారి ఉపవాసం ఉండాలని ప్రతి ఒక్కరూ బొప్పాయి, సీతాఫలం మొదలగు పండ్లు తినాలని ప్లాస్టిక్‌ను నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ ఇంద్రనీల్ డాక్టర్ భాస్కర్ ప్రభాత్ డాక్టర్ హరికృష్ణ , చంద్రయ్య, హెచ్ఈ మధు, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎన్నికల ప్రచారాలు



నవతెలంగాణ-వీపనగండ్ల

మండల పరిధిలోని గోపాల్దిన్నె, గోవర్ధనగిరి పలు గ్రామాలలో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కొల్లాపూర్ శాసనసభ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాలలో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్దిన్నె గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవు తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కి దక్కిందన్నారు. మరొకసారి కొల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీరం హర్షవర్ధన్‌రెడ్డికి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో గోపాల్ ఉప సర్పంచ్ కురుమయ్య, డైరెక్టర్ ఎల్ల స్వామి గ్రామ అధ్యక్షులు వెంకటయ్య యాదవ్, నాయకులు నారాయణ యాదవ్, యువ నాయకులు సహదేవి యాదవ్, గోవర్ధనగిరి గ్రామ పార్టీ అధ్యక్షులు శేఖర్ యాదవ్, నాయకులు మహేశ్వర్ రెడ్డి, బిచ్చన్న, లక్ష్మయ్య, కురుమయ్య, నాగన్న పాల్గొన్నారు.

ఆత్మకూరు : అమరచింత పట్టణంలో గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. పోచమ్మ దేవాలయానికి పూజలు నిర్వహించి రెండు, మూడో వార్డులో ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మేనిఫెస్టోను ఉన్న వివరాలు ఓటర్లకు తెలియజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మంగమ్మా నాగభూషనం గౌడ్, మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజు, పట్టణ అధ్యక్షులు నరసింహులు గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రాజేందర్‌సింగ్, రాజు, ఆంజనేయులు, పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాలకు..

అనుమతి తప్పనిసరి

• సమూహ సందేశాలపై నిఘ • శిక్షణ పర్యవేక్షణ నోడల్ అధికారి నర్సింగ్ రావు



నవతెలంగాణ - కందనూలు

శాసనసభ ఎన్నికల సందర్భంగా దినపత్రికలు, ప్రసార చానల్, సామాజిక మాధ్యమాల్లో వచ్చే పెయిడ్ న్యూస్,పెయిడ్ ఆర్టికల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని ఎన్నికల శిక్షణ పర్యవేక్షణ నోడల్ అధికారి నర్సింగ్ రావు ఎంసీఎంసీ కమిటీకి సూచి ంచారు. గురువారం కలెక్టరేట్ లో ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఎంసీఎంసీ కమిటీ సభ్యులకు ఎన్నికల సందర్భంగా ఎంసీఎంసీ అమలు పరచాల్సిన అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాటిలైట్ చానల్స్, స్థానికంగా వచ్చే కేబుల్స్ చానల్స్ లో వచ్చే ప్రసారాలను అన్నింటిని రికార్డింగ్ చేయడం, అదేవిదంగా పెయిడ్ న్యూస్, పెయిడ్ ఆర్టికల్స్ క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రతి అంశాన్ని పరిశీలించి వాటికి అనుగుణంగా విధించిన ధరల పట్టిక ఆధారంగా అభ్యర్థుల వ్యయ సమాచారాలను ఎప్పటికప్పుడు వ్యయ నోడల అధికారులకు అందజేయాలని కోరారు. సామాజిక మాధ్యమాలు ఇతర మాధ్యమాల్లో అభ్యర్థులు రోజువారీ ప్రచార ప్రకటనలను ముందస్తు అనుమతి తీసుకునేలా ఆ యా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల ద్వారా రాజ కీయ పార్టీల అభ్యర్థులకు తెలియజేయాలని కోరారు. సోషల్ మీడియాలో ప్రచారం అయ్యే ప్రతి అంశాన్ని క్షుణ్ణ ంగా పరిశీలించాలని సూచించారు. ఏ రకమైన మధ్య మాలతో ప్రచారాలు నిర్వహించే ప్రతి అభ్యర్థి తప్పని సరిగా ఎంసీఎంసీ ద్వారా ప్రకటన అనుమతి కోసం ఎంసీ ఎంసీ ద్వారా అనుమతి పత్రం తప్పనిసరి తీసుకోవాలన్నారు. సినిమా థియేటర్లు ప్రకటనలు, ఒకేసారి ఎక్కువమందికి చేరేలా (సమూహ సందేశాలు) బల్క్ ఎస్ఎంఎస్‌లు, (స్వర సందేశాలు) వాయిస్ ఎస్ఎంఎస్‌లపై కూడా అనుమతి తప్పనిసరి అన్నారు. జిల్లాలో శాసనసభ ఎన్నికల సందర్భంగా ఎంసీఎంసీ కమిటీ నిర్వహించాల్సిన బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన మాస్టర్ ట్రైనర్ చంద్ర శేఖర్ ఈ సమావేశంలో ఏపీఆర్ఓ తిరుపతయ్య, ఎంసీ ఎంసీ కమిటీ సభ్యులు కౌశల్ కిషోర్ పాండే, శ్రీధర్, దినకర్‌రావు, లక్ష్మణ్, ఎండీ పాషా, సోషల్ మీడియా పర్య వేక్షణ నిష్ణార్థులు హర్షత్, శ్రీకర్ యాదవ్, గురుబ్రహ్మేంద్ర దీక్షిత్, శ్రీను, అనసూయ, కల్పన తదితరులు పాల్గొన్నారు.

అందరికీ సమాన న్యాయం

• జూనియర్ సివిల్ జడ్జీ కమలాపురం కవిత



అలంపూర్ : న్యాయం కొందరికి ప్రత్యేక హక్కుగా కాకుండా అందరికీ సమానమైన హక్కుగా వర్తిస్తుందని జూనియర్ సివిల్ జడ్జీ కమలాపురం కవిత అన్నారు. గురువారం అలంపూర్ జూనియర్ సివిల్ కోర్టు నందు నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ డే ను నిర్వహి ంచారు. ఈ సందర్భంగా జడ్జీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 9న నేషనల్ లీగల్ సర్వీసెస్ డేను జరుపుకుంటామని అ న్నారు. ఈ కార్యక్రమం భారతదేశ చట్టపరమైన ల్యాండ్‌స్కేప్‌లో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని, 1987 లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్ ప్రకారం, 1995లో నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (ఎన్ఏఎల్ఎస్ఏ) ప్రారంభానికి చిహ్నంగా నిలుస్తుందని అన్నారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రాథమిక లక్ష్యం అట్టడుగు వెనుకబడిన పేదలకు ఉచిత న్యాయ సహాయం, సేవలను అందించడం,భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం, సామాజిక న్యాయం యొక్క ప్రాథమిక సూత్రాలను సమర్థిస్తుందన్నారు. పెండింగ్ ల్లో ఉన్న కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్‌ను ప్రజల సద్వినియోగం చేసుకునే విధంగా, చట్టాల పై పౌరులకు అవగాహన కల్పించాలని న్యాయవాదులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ నరసింహులు, న్యాయవాదులు సురేష్ కుమార్, తిమ్మారెడ్డి, జి.శ్రీనివాసులు, రాజేశ్వరి, ఆంజనేయులు, కిషన్‌రావు, లోకదాలత్‌ఇంచార్జ్ సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

కసిరెడ్డి సమక్షంలో..
కాంగ్రెస్‌లో భారీ చేరికలు



కల్వకుర్తి : కల్వకుర్తి మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో అధికార పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సర్పంచ్ లింగారెడ్డి తోపాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు దాదాపు 100 మంది కాంగ్రెస్ చేరారు. ఈ సంద ర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాజకీయాలలోకి వచ్చానని, ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నియోజవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మారథం పడుతు న్నారని అధికార పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరుతు న్నారని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయ డమే లక్ష్యంగా ముందు సాగుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మా జీ సర్పంచ్ ఆనంద్ కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎనిమిది నామినేషన్లు

కొల్లాపూర్ : కొల్లాపూర్ నియోజకవర్గానికి గురువారం 8 నామినేషన్లు దాఖలు అయ్యాయని, గురువారం వరకు మొత్తం 23 నామినేషన్లు దాఖలైనట్లు కొల్లాపూర్ రిటర్నింగ్ అధికారి కుమార్ దీపక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారంతో నామినేషన్ల గడువు ముగియనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అభి మానులు డీజేలతో కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,మాజీ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు, భాజపా అభ్యర్థిగా ఎల్లేని సుధాకర్‌రావు నామినేషన్ వేశారు. వీరితోపాటు ఆరుగురు నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు.



ప్రేమజంట ఆత్మహత్యాయత్నం

• పరిస్థితి విషమం.. హైదరాబాద్ తరలింపు

వెల్దండ : మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన ఓ మైనర్ యువకుడు , మాడుగుల గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలిక పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం.. పెద్దాపూర్ గ్రామానికి చెందిన యువకుడు, మాడుగుల గ్రామానికి చెందిన మైనర్ యువతి గతంలో హైదరాబాదులో ఉంటూ ప్రేమించుకున్నారు. వీరి ప్రేమ వ్యవహారంతో ఇరు కుటుంబాల మధ్య వాగ్వివాదాలు సైతం చోటు చేసుకున్నాయి. పెద్దాపూర్ గ్రామ సమీపంలోని ఓ వెంచర్లో విగత జీవులుగా పడి ఉన్న యువతీ,యువకుల ను చూసిన పాడి రైతు గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో చికిత్స నిమిత్తం కల్వకుర్తి ఆసుపత్రికి తరలించారు. రాత్రి సమయంలో పురుగుల మందు సేవించి నట్లు గుర్తించినడాక్టర్లు మెరుగైన చికిత్స కోసం హైద రాబాద్ ఆసుపత్రికి తరలించారు. యువతీ యువ కుల ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు.

ప్రభుత్వ విద్యను కాపాడుకుందాం

• పీవైఎల్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కె.కాశీనాథ్





నారాయణపేటటౌన్ : ప్రభుత్వ విద్యను కాపాడుకొని పేద, బడుగు, బలహీనవర్గాలకు సమానమైన నాణ్యమైన విద్యను అందించాలని ప్రగతిశీల యువజన సంఘం(పీ వై ఎల్) మాజీ రాష్ట్ర అధ్యక్షులు కె.కాశీనాథ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్(భగత్ సింగ్ నగర్) లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా జనరల్ కౌన్సిల్ నిర్వహించారు. ముఖ్య వక్తగా ఆయన హాజరై ప్రసంగించారు. విద్య అనేది మనిషిని అనాగరిక సమాజం నుంచి నాగరిక సమాజంలోకి ఆవిష్కరణ చేసేదని, అలాంటి విద్యను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా గాలికి వదిలేసి ప్రైవేట్, కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి చేతులు దులుపుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్య విధానం 2020 (ఎన్ఈపి 2020) తీసుకొచ్చింది. దీని ద్వారా దేశంలో విద్యను కాశాయికరణ చేసేందుకు కుట్ర పన్నుతున్నదని అన్నారు.ఖాళీగా ఉన్న ఉపా ధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని అడుగుతుంటే ఎన్నికల ముందు 5,089 పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించిందన్నారు. అయితే దాదాపు 25,000 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఈ ప్రభుత్వాలే లెక్కలు చెపుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని, ఇవ్వేవి పట్టించుకోకుండా విద్యార్థులను ,నిరుద్యోగులను మోసం చేస్తున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలలో విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వని ప్రభుత్వాలకు విద్యార్థులే సరైన సమాధానం చెప్పాలని సూచించారు. ఈ కౌన్సిల్ ద్వారా విద్యార్థులు పోరాటాలలో పాల్గొనాలని అన్నారు. అంతకు ముందు పీడీఎస్‌యూ బిగి పిడికిలి జెండాను జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సాయికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్, జిల్లా ఉపాధ్యక్షులు బీ.భాస్కర్, హనుమంతు, శ్రీహరి, జిల్లా సహాయ కార్యదర్శి బాలు గౌస్, కోశాధికారి వెంకటేష్, అనిత, రాధిక ,అనూష , మనీషా విద్యార్థులు పాల్గొన్నారు.

తొలి రాండమైజేషన్ పూర్తి : కలెక్టర్



జోగులాంబ గద్వాల : సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి తొలి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయిందని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం ఐడీ ఓసీలో కలెక్టర్ ఛాంబర్ లో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రైసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందికి పోలింగ్ ప్రక్రియ గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించిన పోలింగ్ సిబ్బందిని అలాట్ చేసి కంప్యూటర్ లో చూయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలలో జరిగే అక్రమాలపై ఫిర్యాదులు చేయడానికి టోల్ ఫ్రీ నెం 1950, సి విజిల్ యాప్ ద్వారా తెలుపుటకు కంట్రోల్ రూమ్ 24 గంటల పాటు అందు బాటులో ఉంటుందని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యా దులను రికార్డు చేసి రిజిస్టర్లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్, సీపీఓ లక్ష్మణ్, ఇ డీ ఏం శివకుమార్ ఉన్నారు.

వాహనాల వివరాలు నమోదు చేయాలి

• కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నారాయణపేట టౌన్ : ప్రతి వానాన్ని తనిఖీ చేసి వివరాలను నమోదు చేసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష సూచించారు. గురువారం నారాయణ పేట మండల పరిధి లోని జాజపుర్ గ్రామ సమీపన ఫ్లయింగ్ స్క్వాడ్ నిర్వహిస్తున్న తనిఖీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనాల తనిఖీ వివరాలను పరిశీలించారు. సాధారణ ఎన్నికల దృష్ట్యా జిల్లాలో ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, వీఎస్టి టీంలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలన్నారు. సి విజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను ఏమైనా తనిఖీ చేశారా , 1950 కు వచ్చిన ఫిర్యాదులు ఏమైనా తనిఖీ నిర్వహించారా .. అన్ని విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఏ చిన్న పాటి అనుమానం వచ్చిన వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. పరిశీలిస్తున్న సమయంలో వీడియో రికార్డ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

